

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 19 మే 2024


# కౌంటింగ్ ముగిసే వరకూ కూటమి పార్టీల శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి



* ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర పార్టీల ప్రతినిధులు పహరా ఉండాలి
* ఓడిపోయాక కూడా శ్రీ జగన్ కుర్చీ వదలను అంటాడు

శతఘ్ని న్యూస్: ఎన్నికలు ముగిశాయి... దాదాపు 82 శాతం ఓట్లు పోలవడం ప్రజాస్వామ్య విజయం. ఇదే సమయంలో ప్రజలందరం చాలా అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే పోలింగ్ తోనే ఎలక్షనీరింగ్ పూర్తి కాలేదు. కౌంటింగ్ కూడా ఉంది. ఓటమి కళ్ల ముందు కనిపించడంతో వైసీపీ అసుర గణం ఎంతటి అరాచకానికి ఒడిగడుతుందో పల్నాడు, తాడిపత్రి, తిరుపతిల్లో చూశాము.

సైకోపాత్ అనే మాట మనం వింటూ ఉంటాము. శ్రీ జగన్మోహన్ రెడ్డి ఆ కోవలోకి వస్తాడో లేదో తెలియదుగానీ కచ్చితంగా అతనో సోషియోపాత్. ప్రజలను కులాలు, వర్గాలు, పార్టీలవారీగా విడదీసి చిచ్చులుపెట్టి ఆనందించే రకం. అతనిలోని ఆ మానసిక స్థితిని మొదట్లో ఎవరూ గుర్తించలేకపోయారు. ఆ వ్యాధిని తన అసుర గణానికి కూడా అంటించాడు. ఆ సోషియోపాత్ మానసిక స్థితి రోజురోజుకీ ముదిరింది.

ఓటమి కనిపిస్తుండటంతో వైసీపీ ముఠాలు ఉన్మాదంతో ప్రజల ఇళ్లపైపడి అరాచకం సృష్టిస్తున్నాయి. మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే సంబంధీకుల ఇళ్ళలో పెట్రోలు బాంబులు దొరికాయి అంటే ఫలితాలు వచ్చాక వీళ్ళు ఎంత రాక్షసత్వానికి తెగబడబోతున్నారో ప్రజలు గ్రహించాలి. తాడిపత్రిలో పోలీసులు కూడా తమను తాము రక్షించుకొనేందుకు అగచాట్లుపడ్డారు అంటే వైసీపీ ఎంతగా రెచ్చిపోతుందో తెలుసుకోవాలి.

వైసీపీకి ఓటు వేయలేదని తెలిస్తే ఇళ్లలోకి చొరబడి మహిళల్ని, పిల్లల్ని.. అందరినీ చావగొట్టే పైశాచికత్వాన్ని పెంచింది ఎవరు? కచ్చితంగా శ్రీ జగన్మోహన్ రెడ్డి అనే చెప్పాలి. విశాఖపట్నంలోని కంచరపాలెంలో ఓ కుటుంబం కూటమి అభ్యర్థులకు ఓటు వేసిందని తెలిసి వైసీపీ గూండాలు ఆ ఇంట్లో మహిళలను, చదువుకొంటున్న పిల్లలపై దుర్మార్గంగా దాడి చేసింది. గర్భంతో పుట్టింటికి వచ్చిన మహిళపైనా తీవ్రంగా దాడి చేశారు అంటే వైసీపీ రాక్షసం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోండి. ఇలాంటివన్నీ తెలుసుకొని 'షిక్కటి షిరునవ్వులు' చిందించే వ్యక్తిని ఏమనాలి? మహేశ్ బాబు స్పైడర్ సినిమాలో ఎస్.జె.సూర్య గుర్తుకొస్తున్నాడు కదా.

ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర కూడా భద్రత పటిష్టంగా ఉంచాలి. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం నాలుగంచెల భద్రత ఏర్పాటు చేసింది. అక్కడ మన కూటమి పార్టీల ప్రతినిధులు నిరంతరంగా పహారా ఉండాలి. ముఖ్యంగా మన పార్టీ శ్రేణులకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే – జనసేన పోటీ చేసిన స్థానాల తాలూకు స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర స్వచ్ఛందంగా పహారా చేయండి. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర కాపలాగా కూర్చొనే అవకాశం ఎన్నికల కమిషన్ పార్టీల ప్రతినిధులకు ఇచ్చింది. ఆ అవకాశాన్ని వాడుకుందాము. వైసీపీ దుర్మార్గులను ఏ దశలోనూ తేలికగా తీసుకోవద్దు. వాళ్ళు ఏ అరాచకానికైనా, దౌర్జన్యానికైనా తెగబడతారు.

* డొనాల్డ్ ట్రంప్ లక్షణాలు వచ్చాయి

శ్రీ జగన్ లో ఈ మధ్యన డొనాల్డ్ ట్రంప్ మానసిక లక్షణాలు కూడా వచ్చాయి. కొద్ది సంవత్సరాల కిందట అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ట్రంప్ కూడా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోతున్నాను అని తెలిశాక – నేనే గెలుస్తున్నాను... గతం కంటే గట్టిగా ఓట్లు వచ్చాయి అని ప్రచారం మొదలుపెట్టాడు. ఓడిపోయాడు అని ఫలితాలు వచ్చాక కూడా నానా యాగీ చేసి కుర్చీ వదలను అని భీష్మించుకొని కూర్చొంటే బలవంతంగా వైట్ హౌస్ నుంచి పంపేశారు.

రాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి శ్రీ జగన్ కూడా అలాగే తయారవుతున్నాడు. అందుకే మొన్నటికి మొన్న ఐ ప్యాక్ మీటింగులో కూడా తన పార్టీయే గెలుస్తుందని గొప్పలు చెప్పాడు. అతని మానసిక స్థితినే ఒంటబట్టించుకున్న ఉత్తరాంధ్ర నాయకుడు ప్రమాణస్వీకార ముహూర్తం, విశాఖలో స్థలం అన్నీ ప్రకటించేశాడు. జూన్ 4 తరవాత వీళ్ళందరినీ విశాఖలో ఉన్న 'ఆ' ఆసుపత్రిలో చేర్చాల్సిందే.

* అభివృద్ధి సాధకుల చేతుల్లోకి మారుతుంది

ట్రంప్ లాగే జగన్ కూడా కుర్చీ వదులుకోవడానికి ఇష్టపడడు. తన ఉన్మాద బృందంతో రాష్ట్రవ్యాప్తంగా దాడులు, హింసకు తెగబడే ప్రమాదం లేకపోలేదు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి కూడా కచ్చితమైన సమాచారం ఉంది. అందుకే వచ్చే నెల 15వ తేదీ వరకూ కేంద్ర బలగాలను మోహరించాలని చెప్పింది. మన వంతుగా కౌటింగ్ కేంద్రాల దగ్గర, పార్టీ కార్యాలయాల దగ్గర కూటమి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అరాచక శక్తుల చేతుల నుంచి అభివృద్ధి సాధకుల చేతుల్లోకి మారే సమయం దగ్గర్లోనే ఉంది. అందరం ఆ శుభ ఘడియ కోసం వేచి చూద్దాం.

# 57వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం




శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి & సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ జ్యోతుల గంగా భవానీ శ్రీనివాసు జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము వారు ఏర్పాటుచేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకు అన్నపానీయ సదుపాయమును కల్పించుచున్నారు. శనివారం 57వ వారం కూడా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 540 మందికి అన్నపానీయ సదుపాయమును కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతుల నాని, కోలా నాని, సాయి ప్రియ సేవా సమితి సిబ్బంది రేలంగి సూర్య, విప్పర్తి శ్రీను తదితరులు ఆహారపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించారు. శ్రీమతి డొక్కాసీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు ప్రత్యేకమైన సేవలు అందిస్తూన్న వారిని ప్రత్యేకంగా సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణిలో అభినందించారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 19 మే 2024






# పెనమలూరు నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: పెనమలూరు, పోరంకి టీడీపీ పార్టీ కార్యలయంలో జనసేన పార్టీ పెనమలూరు నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మండల, గ్రామ, డివిజన్ అధ్యక్షులు మరియు జనసైనికులు నియోజకవర్గంలోని ప్రతి జనసైనికుడు ఒక రూపాయి కూడా ఆశ పడకుండా శక్తిని మించి ఎన్డీఏ పార్టీ విజయం కోసం కష్టపడ్డారు అని గ్రామాలను, అలానే నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేయాలని జనసేన పార్టీ తరుపున కోరడం జరిగింది. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ  రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమే అని, ఈ నియోజకవర్గంలో టిడిపితో పాటు జనసేన-బీజేపీ కూడా సముచిత స్థానం ఉంటుంది అని ఒకే కుటుంబంలా పార్టీని నియోజకవర్గాన్ని బలోపేతం చేసుకుందాం అని భరోసానిచ్చారు.

## వైసీపీ పాలనలో పరాకాష్టకు చేరిన ఇసుక దోపిడి-భవన నిర్మాణ రంగాన్ని కూల్చేశారు: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, రాష్ట్రంలో ఇసుక దోపిడీ పరాకాష్టకు చేరిందని జనసేన సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్  పెంటేల బాలాజి అరోపించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేవంలో బాలాజి మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలను కట్టడి చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇసుక దోపిడి యదేచ్చగా కొనసాగుతోందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత పాలసీ పోయి, కొత్తది అమలులోకి వచ్చిందన్నారు. నూతన ఇసుక విధానం పేరుతో నెలల తరబడి ఇసుక అందుబాటులో లేకుండా చేశారని, భవన నిర్మాణ కార్మికుల ఉసురు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక రవాణా, తవ్వకాలు, ఇసుక కొరత తదితర అంశాలపై ముందుగా స్పందించిందీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని గుర్తు చేశారు. ఇదే విషయంపై సుప్రింకోర్టు ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని ఆదేశించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా వైసీపీ నాయకులు నదీ వనరుల దోపిడీ తారాస్థాయికి చేరిందని, చాలాచోట్ల ఇసుక క్వారీలను పూర్తిగా పీల్చి పిప్పి చేశారని మండి పడ్డారు. ఐదేళ్లపాటు జగన్ అనుసరించిన ఇసుక విధానం  వైసీపీ అనుకూల ఇసుక అక్రమతవ్వకం దార్లు కోట్లు సంపాదించాగా. భవన నిర్మాణ కార్మికులు రోజు గడవక ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారని తెలిపారు. ఉపాధి కల్పనలో భవన నిర్మాణరంగానిది మూడో స్థానమని,  సుమారు 60 లక్షల మంది కార్మికులు ఈ రంగంపై ఆధారపడ్డారని వెల్లడించారు. 'అధికారంలోకి వస్తే ఇసుక నుంచి కోట్లు పిండుకునేది ఎలా? అనే వ్యూహం రచించుకున్నారని, పీఠం చేజిక్కగానే దానిని అమలు చేశారని విమర్శించారు. ఉచిత ఇసుకకు మంగళం పలికి, 'కొత్త విధానం తీసుకొస్తాం' అంటూ కాలయాపన మొదలుపెట్టారని వెల్లడించారు. దీంతో ఇసుకే బంగారమైందని, అప్పటికే కొనసాగుతున్న నిర్మాణ పనులకు ఇసుక కరువు కావడంతో వైసీపీ నాయకులు బాగా సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పనులు లభించక వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు, కూలీలు తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలకు వలస వెళ్లిపోయారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన సమయానికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఖాతాలో రూ.1850 కోట్లు ఉండేవని గుర్తు చేశారు. కార్మికులు సహజ మరణం చెందితే కుటుంబ సభ్యులకు రూ.80 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5.20 లక్షల ఆర్థిక సాయం అందించేవారన్నారు. అయితే కార్మికుల బోర్డు నిధులను వైసీపీ సర్కారు దారి మళ్లించిందని దీంతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం అందలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానం ప్రవేశపెడతామని నాయకులు ఈ మేరకు స్పష్టం చేశారని వివరించారు.

## జనసేన పార్టీని పాలకొండ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తాం: గర్భాన సత్తిబాబు

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణని గెలిపించుకొని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి గిఫ్ట్ గా ఇవ్వాలనే ఉద్దేశంతో వివిధ రాష్ట్రాల్లో మరియు ఇతర దేశాల్లో నుండి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్క జనసేన పార్టీ అభిమానులకు పేరుపేరునా నా హృదయపూర్వక నమస్కారములు తెలియజేస్తున్నానని ఇలానే మీ అభిమానం ఆశీస్సులు పవన్ కళ్యాణ్ కి ఎప్పుడూ అండగా ఉండాలని అలానే ఇదే విధంగా మీలాంటి అభిమానులు జనసేన పార్టీపై చూపిస్తున్న ప్రేమాభిమానం చూస్తుంటే మాకు మరింత బలం చేకూరినట్టు అనిపిస్తుంది. మీ అండదండలతో జనసేన పార్టీని పాలకొండ నియోజకవర్గంలో మరింత బలంగా ఏర్పడేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నానని జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు మరియు పాలకొండ నియోజకవర్గం నాయకులు గర్భాన సత్తిబాబు అన్నారు.







## 58వ సారి రక్తదానం చేసిన వీధి సత్తిబాబు



శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, ఊడిమూడి గ్రామంలో ధాన్యం బస్తాలను ట్రాక్టర్లోకి ఎగుమతి చేస్తున్నప్పుడు ఆర్.టి.సి బస్ ట్రాక్టర్ డీకోట్టింది కొంతమంది మృతి చెందగా, కొంతమంది క్షతగాత్రులవడం జరిగింది. వారిలో బస్ కండక్టర్ కి అత్యవసరంగా చికిత్స నిమిత్తం రక్తం అవసరమైతే అప్పనపల్లి గ్రామానికి చెందిన వీధి సత్తిబాబు రక్తదానం చెయ్యడం జరిగింది. వీధి సత్తిబాబు ఇప్పటి వరకు 58 సార్లు రక్తదానం చేయడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 19 మే 2024




